నిజం కోసం నిరంతర యుద్ధం

# నవ తరంగాలు

WWW.NAVATARANGALU.COM

దిన పత్రిక

సోమవారం 9 -8-2021 హైదరాబాద్ వరంగల్ నల్గొండ సం పుటి : 1 సంచిక : 17 పేజీలు : 8 వెల : 5


"కేసీఆర్ ఒక్కరే రాజకీయాలు చేయాలా? శాస్త్రీయ అధ్యయనం చేపట్టకుండా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రకటించారని విమ ర్శించారు. ఏడేళ్లుగా లేని ఈ పథకం.. హుజూ రాబాద్ ఉప ఎన్నిక ముందే ఎందుకొచ్చిందో దళిత మేధావులు ఆలోచించాలి.. మీరే..."



బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్



## కేసీఆర్ ఒక్కరే

# రాజకీయాలు చేయాలా?

### ఏడేళ్లుగా లేని ఈ పథకం ఇప్పుడే ఎందుకొచ్చింది?

### పాపం దళిత ఐపీఎస్ అని సీఎం అనడమేంటి?

### ఫాంహౌస్‌ల్లాంటి బంధిఖానాలు సృష్టించుకోను


ప్రవీణ్‌కుమార్‌కు దాడులు, ప్రాణభయం కొత్తకాదు. కేసులు, జైలుకెళ్లడం గురించి ఆలోచిస్తే మా లక్ష్యాన్ని చేరుకోలేం. వెయ్యి కేసులైనా బాధపడను. నా ఒక్కడిపై కేసులు పెడితే ఆగుతదా? నన్ను ఒక వ్యక్తిగా, ఒక రిటైర్డు అధికారిగా చూస్తే అంచనా తప్పినట్లే. లక్ష మంది ప్రవీణ్‌కుమార్‌లు వస్తరు.

నవ తరంగాలు ,హైదరాబాద్


రాజకీయాలు ఏ ఒక్కరికో పరిమితం కావని మాజీఐపీఎస్అధికారిఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ అన్నారు. కులాలు, మతాల పేరిట, హత్యలు చేసి, అత్యాచారాలు చేసి బహుజనులను రాజకీ యా టలకు దూరంగా పెట్టారని ఆరో పిం టచారు. బహుజనులు రాజకీయాలు నేర్చుకుంటే తప్పేంటని, కేసీఆర్ ఒక్కరే రాజకీయాలు చేయాలా? అని ప్రశ్నించారు. శాస్త్రీయ అధ్యయనం చేపట్టకుండా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రకటించారని విమ ర్శించారు. ఏడేళ్లుగా లేని ఈ పథకం.. హుజూ రాబాద్ ఉప ఎన్నిక ముందే ఎందుకొచ్చిందో దళిత మేధావులు ఆలోచించాలన్నారు.

# ముగిసిన ఒలింపిక్స్

### 19 రోజులపాటు మొత్తం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఈ ఆటల పండుగ







టోక్యో:

ఒలింపిక్స్ ఘనంగా ముగిశాయి. 19 రోజులపాటు మొత్తం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఈ ఆటల పండుగ..ఆదివారంక్లోజింగ్ సెర్మనీతో సాయొనారా (గుడ్‌బై) చెప్పింది. ముగింపు సందర్భంగా మరోసారి అన్ని దేశాలకు చెందిన అథ్లెట్లు తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి వచ్చారు. ఇండియా తరపున బ్రాంజ్ మెడల్ విన్నర్, రెజ్లర్ భజరంగ్ పూనియా త్రివర్ణ పతాకంతో సందడి చేశాడు. కరోనా మహమ్మారి వణికిస్తున్న సమయంలో విజయవంతంగా ఈ విశ్వక్రీడా సంబరాన్ని నిర్వహించిన టోక్యోకుఅథ్లెట్లుకృతజ్ఞతలుతెలిపారు. క్లోజింగ్ సెర్మనీ ప్రారంభంలో జపాన్ క్రౌన్ ప్రిన్స్ అకిషినో, ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాక్‌తో కలిసి స్టేడియంలోకి వచ్చారు.

మూడేళ్లతర్వాత 2024లో ఈగేమ్స్‌ను నిర్వహించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌సిద్ధమవుతోంది.క్లోజింగ్ సెర్మనీ సందర్భంగానే మెన్స్, వుమెన్స్ మారథాన్ విజేతలకు మెడల్స్ అందజేశారు. కెన్యాకు చెందిన పెరెస్ జెప్‌చిర్‌చిర్ మహిళల మారథాన్ విజేతగా నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో కెన్యాకే చెందిన బ్రిగిడ్ కోస్గీ , మూడో స్థానంలో మోలీ సీడెల్ నిలిచింది. ఇక పురుషుల మారథాన్ టైటిల్ నిలబెట్టుకున్నాడు కెన్యాకు చెందిన కిప్‌చోగె. నెదర్లాండ్స్‌కు చెందిన నగీయె, బెల్జియంకు చెందిన అబ్ది రెండు, మూడు స్థానాల్లో నిలిచారు

## బల్లెం వీరా!

*పదేళ్లా.. ఇరవయ్యేళ్లా.. ఏభైయ్యేళ్లా.. నీరజ్ అసాధారణ ప్రతిభతో 87.58 మీ. దూరం విసిరిన ఆ బల్లెం వందేళ్ల కలను సాకారం చేసింది. 1900లో బ్రిటిష్ ఇండియన్ అథ్లెట్ నార్మన్ పిచర్డ్ బరిలోకి దిగినా.. ఒలింపిక్స్‌లో అసలు సిసలు భారత జట్టు ప్రాతినిధ్యం1920 నుంచే మొదలైంది. నీరజ్ గెల్చిన స్వర్ణమే భారత్‌కు ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో దక్కిన ఏకైక పతకమయ్యింది.*

ఎప్పుడొస్తే ఏమిటి.. బుల్లెట్ దిగిందా... లేదా అనే తరహాలోనే ఒక్కడొచ్చాడు.. ఫేవరెట్లుగా అనుకున్న వారంతా ఉసూరుమనిపిస్తూ నిష్క్రమిస్తున్న వేళ.. అయ్యో.. ఈసారి కూడా స్వర్ణ కాంతులకు నోచుకోలేమా అని దిగాలు పడుతున్న వేళ.. ఆ ఒక్కడు బరిలోకి దిగాడు. భారత క్రీడాంశాల చిట్టచివరి రోజున తన పదునైన బల్లెంను చేతబట్టి..ప్రత్యర్థుల ఊహకు కూడా అందనంత దూరాన విసిరి.. ఏకంగా 'స్వర్ణ' హారాన్నే అఖండ భారతావని మెడలో అలంకరించిన ఆ మొనగాడి పేరు నీరజ్ చోప్రా.. 136 కోట్ల మంది కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన ఓ అద్భుతాన్ని 23 ఏళ్ల కుర్రాడు ఆవిష్కరించిన మహత్తర సందర్భమది.

## భళా బజ్‌రంగ్

*ఆకలితో ఉన్న సింహంకన్నా గాయపడ్డదానితోనే ఎక్కువ ప్రమాదకరమంటారు.. స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పూనియా కూడా అదే రీతిన చెలరేగాడు. స్వర్ణ పట్టు పడతాడని అంతా భావించిన ఈ వరల్డ్ నెంబర్‌వన్ సెమీస్‌లో ఓటమికి దిమ్మతిరిగేలా బదులు తీర్చుకున్నాడు. ప్రత్యర్థికి ఒక్కటంటే ఒక్క పాయింట్ కూడా ఇవ్వకుండా కాంస్య పోరును ఏకపక్షంగా మార్చేశాడు.*

రెజ్లింగ్‌లో బజరంగ్ పూనియా భారత జోరును కొనసాగించాడు. 65కేజీ పురుషుల ఫ్రీస్టయిల్ విభాగంలో అతడు దేశానికి కాంస్య పతకం అందించాడు. సెమీఫైనల్లో ఓడిన బజరంగ్ మూడో స్థానం కోసం జరిగిన పోరులో తలపడ్డాడు. దీంట్లో కజకిస్థాన్‌కు చెందిన దౌలత్ నియాజ్‌బెకోవ్‌ను 8–0 తేడాతో చిత్తు చేశాడు. 2019 వరల్డ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లో బజరంగ్ ఇదే ప్రత్యర్థిపై త్రుటిలో ఓటమిపాలయ్యాడు. పిన్‌డౌన్ చేయాలని చూసినా బజరంగ్ చాన్స్ ఇవ్వలేదు. అటు ప్రత్యర్థిని మరోసారి కిందపడేయడతో 8–0తో తిరుగులేని స్థితికి చేరుకున్న బజరంగ్ కాంస్యం అందుకున్నాడు.



## కోమటిరెడ్డి సంచలన ప్రకటన

యాదాద్రి–భువనగిరి :భువనగిరి పార్లమెంట్ స్థానంలోరోడ్లు,పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తే ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామా చేస్తామని.. వచ్చేఎన్నికల్లోపోటీకూడాచేయమని, కావాలంటే బాండ్ రాసి ఇస్తామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలనప్రకటనచేశారు. చౌటుప్పల్ మండలంలో కాంగ్రెస్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వివిధ పనులకు సంబంధించి.. కాంట్రాక్టర్లకు రూ.1,350 కోట్ల


వివరాలు 8లో




## అనాధలకు ప్రభుత్వమే తల్లీతండ్రి కొత్త చట్టం అమలుకు నిర్ణయం

నవ తరంగాలు ,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో అనాధలు, అనాధాశ్రమాలు, కోవిడ్ వల్ల అనాధలయిన వారిస్థితిగతులు ఉత్తమంగాతీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు సీఎం కేసిఆర్, గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటయిన క్యాబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వమే తల్లిదండ్రిగా మారి అనాధల సంరక్షణ, సంక్షేమం, భవిష్యత్ బాధ్యతలుతీసుకోవాలనిఅభిప్రాయపడింది. దేశంలోనేఅత్యుత్తమమైన,ఆదర్శవంతమైన విధానాన్ని రూపొందించి ప్రభుత్వానికి అందించాలని పేర్కొంది.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో కేబినెట్ సబ్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. దీనికి మంత్రులు కేటీఆర్, ఇంద్ర కరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు, శ్రీనివాస్ గౌడ్,సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అనాధల సంక్షేమాన్ని మానవీయ కోణంలో ప్రభుత్వం చూస్తుందని,ఎంతఖర్చుఅయినా భరిస్తుందని, ఈ సబ్ కమిటీ ద్వారా ప్రతిపాదించే పాలసీ దేశం మొత్తం


వివరాలు 8లో


## ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు

నవ తరంగాలు ,కరీంనగర్:

మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ''హుజురాబాద్‌లో పోటీ చేద్దాం. కేసీఆర్, హరీష్ వస్తారా? దమ్ముంటే నిజాయితీగా ఓట్లు వేయించుకోండి. ప్రలోభాలు, దావతులు ఆపండి'' అని వ్యాఖ్యలు చేశారు. పోలీస్, ఇంటలిజెన్స్ వాళ్ళను వెనక్కితీసుకోండని, నా మనుషులను బయపెట్టడం ఆపండన్నారు. కనీసం తన డిపాజిట్‌ను టచ్ చేయగలరా? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్‌కి హుజురాబాద్ దళితుల మీద ప్రేమ లేదు కానీ వారి ఓట్ల మీద మాత్రమే ప్రేమ ఉందన్నారు. టీఆర్ఎస్ నేతల మాటల్లో, చేతల్లో నిజాయితీ లేదన్నారు.

## బోనమెత్తిన గవర్నర్ తమిళిసై



**తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను ఈరోజు రాజ్ భవన్ ప్రాంగణంలోని అమ్మవారి గుడిలో ఘనంగా జరిగాయి.గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ స్వయంగా బోనం ఎత్తుకొని, గవర్నర్ నివాసం నుండి అమ్మవారి గుడి వరకు నడుచుకుంటూ వచ్చి బోనం సమర్పించారు.గవర్నర్ కుటుంబ సభ్యులు, రాజ్ భవన్ సిబ్బంది, రాజ్ భవన్ పరివార్ కు చెందిన మహిళలు గవర్నర్ తో పాటు బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు.**

- నవ తరంగాలు ,హైదరాబాద్

## కేసీఆర్‌ను గద్దె దించాలి




5


## బతుకు దెరువుకు బాసట



**సెలూన్లు, లాండ్రీ షాపులు, దోబీ ఘాట్‌లకు ప్రతీనెల 250 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ దరఖాస్తులను స్వీకరిస్తోంది.**


3


## కాంగ్రెస్‌లో కేసీఆర్

# దోస్తులెంతమంది




నవ తరంగాలు , హైదరాబాద్:

ఉన్నారనేలెక్కతీస్తున్నారటఅసలైనహస్తం పార్టీ నేతలు. ఇన్నాళ్లు కాంగ్రెస్ సొమ్ము తింటూ గులాబీ బాసుకు గుసగుసలు చెప్పుతున్న వారి చిట్టాపద్దులు అన్నీ హైకమాండ్‌కు ఇప్పుడిప్పుడే చేరుతున్నాయట. ఆపరేషన్ ఆకర్ష్ కంటే ముందు ఆపరేషన్ కోవర్ట్ సంగతేందో చూడాలనుకుంటున్నారట. దీంతో ఇన్నాళ్లూ కాంగ్రెస్ జెండా మోసినట్లు నటిస్తున్న వారు గూడుమారక తప్పని పరిస్థితులు రాబోతున్నాయట. ఇంతకీ కాంగ్రెస్ పార్టీలో కోవర్టులెవరని కొత్త కమిటీ భావిస్తోంది. వారిని గుర్తుపట్టి ఏరిపారేయడం వీరితో సాధ్యమేనా? అనే విషయాలు

ఇంటి దొంగల భరతం పట్టాల్సిందే..

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్‌వైభవం సాధించాలంటే ఇంటిదొంగల భరతం పట్టాలని డిసైడ్ అయిందట కొత్త పీసీసీ కమిటీ. హస్తం పార్టీలో ఉంటూ అధికార టీఆర్ఎస్‌కు..

పార్టీగుట్టు విప్పుతున్నవారి సంగతి ఏందో చూడాలని అనుకుంటున్నారట. కోవర్టులను ఏరిపారేయకుంటే ఎన్ని ఆకర్షణమంత్రాలేసినా చింతకాయలు రాలయని భావిస్తున్నారట. కాంగ్రెస్ కండువా కప్పుకుని గుండెలో గులాబీలు నింపుకుంటున్నవారి భజన రహస్యాన్ని బద్దలు కొట్టాలని చూస్తున్నారట.


Nava Tharangalu - Warangal edition page 1 - 2026-09-09 - Old

Downloaded 2026-09-09 12:47 IST